# నయా మాల్

## 5 నిమిషాల్లోనే..



**ఫోన్ చేతిలోకి** అందుకోగానే వెతికేది మరొకటి ఉంటుంది. అదేంటో ప్రత్యేకంగా చెప్పాలా? ఏం అక్కర్లేదు. ఇయర్‌బడ్స్! ముఖ్యంగా యువతకు ఇవి స్పెషల్ అయిపోయాయి. అందుకే బోట్ సంస్థ.. ఎయిర్‌డోప్స్ 800 బడ్స్ క్రేజీగా మారిపోయాయి. మ్యూజిక్ లవర్స్‌కు, స్టూడెంట్స్‌కు బెస్ట్ చాయిస్. 10 ఎంఎం డ్రైవర్స్‌తో డాల్బీ ఆడియో సపోర్ట్, డీప్ బేస్‌తో అద్భుతమైన సౌండ్ క్వాలిటీ ఇస్తాయి. 40 గంటల బ్యాటరీ లైఫ్ ఉంది. ఫాస్ట్ చార్జింగ్‌తో కేవలం 5 నిమిషాల చార్జ్‌తో 100 నిమిషాల ప్లేబ్యాక్ వస్తుంది. 4 మైక్స్‌తో ఏఐ– ఈఎన్ఎక్స్ టెక్నాలజీ ద్వారా క్లియర్ కాల్స్, నాయిస్ క్యాన్సిలేషన్ అందిస్తుంది. ఐపీఎక్స్5 వాటర్ రెసిస్టెన్స్‌తో వర్కవుట్స్, అవుట్‌డోర్ యాక్టివిటీలకు సరిపోతాయి. సింపుల్‌గా చెప్పాలంటే నాణ్యమైన మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ ప్రకృతితో కనెక్ట్ అవ్వొచ్చు!

**ధర:** రూ. 1,999
**దొరుకు చోటు:** బోట్ అధికారిక సైట్

## సెక్యూరిటీ కెమెరా!



**ధర:** రూ. 4,999
**దొరుకు చోటు:** అమెజాన్

**ఫోన్, పీసీ** లాంటి ఇతర గ్యాడ్జెట్ల సెక్యూరిటీ గురించి ఎంత ఆలోచిస్తున్నామో.. ఇంటి రక్షణ గురించి కూడా అంతే ఆలోచిస్తున్నాం. ఎందుకంటే అధునాతన టెక్నాలజీతో అంతలా సెక్యూరిటీ సౌకర్యాలు వచ్చేశాయి. కావాలంటే షావోమీ కంపెనీ అందిస్తున్న ఈ సెక్యూరిటీ కెమెరాని చూడండి. దీని పేరు షావోమీ 360ఓ హోమ్ సెక్యూరిటీ కెమెరా 2కె ప్రొ. ఇదొక బుజ్జి సెక్యూరిటీ కెమెరా. ఎలాంటి సెక్యూరిటీ అవసరానికైనా దీన్ని వాడుకోవచ్చు. హోమ్‌మేకర్స్ ఇంట్లో తమ బిడ్డలపై ఈ కెమెరాతో ఓ కన్నేసి ఉంచొచ్చు. అంటే పిల్లలు గదుల్లో ఒంటరిగా ఉన్నప్పుడు వారి ఉనికిని కనిపెడుతూ అలర్ట్ చేసేందుకు ఈ కెమెరాని వాడొచ్చు. ప్రొఫెషనల్స్ అయితే ఆఫీసుల్లో సెక్యూరిటీ నిమిత్తం ప్రయత్నించొచ్చు. 2కె రిజల్యూషన్, 360 డిగ్రీల పనోరమిక్ వ్యూ, ఏఐ మోషన్ డిటెక్షన్‌తో సెక్యూరిటీ అందిస్తుంది. ఇల్లు, ఆఫీసుల్లో ఎక్కడైనా సులభంగా ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఇన్‌ఫ్రారెడ్ నైట్ విజన్‌తో చీకట్లో కూడా క్లియర్ ఫుటేజ్ రికార్డ్ అవుతుంది. మీరు ఎక్కడున్నా టూ–వే ఆడియోతో ఇంట్లో పిల్లలు, సీనియర్స్‌తో మాట్లాడొచ్చు. మొబైల్ యాప్ ద్వారా రిమోట్‌గా మానిటర్ చేయొచ్చు.

## బడ్జెట్ మాన్‌స్టర్!




**ధర :** రూ. 19,999
**దొరుకు చోటు:** అమెజాన్

**కొన్ని ఫోన్లు** చూస్తే.. 'వావ్!' అనకుండా ఉండలేం. ఎందుకంటే వాటి ప్రత్యేకతలు అలా ఉంటాయి మరి. ఈ కోవలోకే సామ్‌సంగ్ గెలాక్సీ ఎం55ఎస్ వస్తుంది. ఈ ఫోన్ బడ్జెట్ సెగ్మెంట్‌లో సూపర్ హిట్. 6.7 అంగుళాల సూపర్ అమోలెడ్ ప్లస్ డిస్‌ప్లే. 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో.. స్మూత్ స్క్రోలింగ్ చేయొచ్చు. సినిమాలు, గేమ్స్ చూసే ఎక్స్‌పీరియెన్స్ అద్భుతమే అని చెప్పాలి. స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 1 ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్‌తో.. స్పీడ్ సమస్య ఉండనే ఉండదు. 50 ఎంపీ, 8 ఎంపీ, 2 ఎంపీ ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. 50 ఎంపీ సెల్ఫీ కెమెరాతో జెన్ జీ యూత్‌కు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫొటోలు తీయడానికి బెస్ట్. 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ. 45 వాట్ ఫాస్ట్ చార్జింగ్‌తో ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్‌లో రన్ అవుతుంది. ఫోన్‌తో ఫొటోలు, వీడియోలు క్యాప్చర్ చేసుకోవచ్చు. అంటే ఫొటోగ్రఫీ ప్రియులకు ఇది చక్కని ఎంపిక.

## మామూలు 'మౌస్' కాదు..



**ఇప్పటివరకూ** మీరు చక్కని ఆర్జీబీ వెలుగుల్ని సీపీయూల్లో మాత్రమే చూసుంటారు. కానీ, మౌస్‌లో ఎప్పుడైనా చూశారా? ఇదిగోండి ఈ పోర్ట్రానిక్స్ టోడ్ 5 వైర్‌లెస్ మౌస్. ఈ వైర్‌లెస్ మౌస్ ప్రొఫెషనల్స్, స్టూడెంట్స్‌కు ఉపయోగకరం. 2.4 GHz, బ్లూటూత్ 5.0 డ్యూయల్ కనెక్టివిటీతో రెండు డివైజ్‌లకు ఒకేసారి కనెక్ట్ చేయొచ్చు. ఆర్జీబీ లైటింగ్‌తో స్టయిలిష్ లుక్, 1600 డీపీఐస్మూత్ ట్రాకింగ్ అందిస్తుంది. రీచార్జబుల్ బ్యాటరీ 20 రోజుల వరకు బ్యాకప్ ఇస్తుంది. సైలెంట్ క్లిక్ ఫీచర్‌తో లైబ్రరీలో, ఆఫీస్‌లో ఎలాంటి డిస్టర్బెన్స్ లేకుండా వాడొచ్చు. పీసీ, ల్యాపీ, ట్యాబ్లెట్, మొబైల్.. దేనికైనా ఇది కనెక్ట్ అవుతుంది. టైప్–సీ పోర్ట్‌తో మౌస్‌ని చార్జ్ చేయొచ్చు.

**ధర:** రూ. 850
**దొరుకు చోటు:** పోర్ట్రానిక్స్ అధికారిక సైట్